విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

అందరికీ అందుబాటులో ఉంటూ విధులు: మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు:మంత్రిగా, శాసనసభ్యుడిగా, రాష్ట్రం లోనూ, నియోజకవర్గం లో నూ తాను అందరికీ అం దు బాటులో ఉంటూ సమర్థ వంతంగా విధులు నిర్వహిస్తు న్నానని రాష్ట్ర వ్యవసా య, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖ మాత్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని ముత్తు కూరు శాంతినగర్, గొల్ల వీధి లలో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రిగా విధులు నిర్వహి స్తున్న ప్రతి ఒక్కరి కి అందు బాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరి స్తున్నానని ఆయన తెలిపారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన మత్స్య కార్యతర ప్యాకేజీ 16 వేల కుటుంబాలకు ఇప్పటికే అందజేయడం జరిగిందని, మరో 600 మందికి వివిధ కారణాలవల్ల నగదు వారి అకౌంట్లో జమ కాలేదని, అలాంటి వారికి కలెక్టర్ తో చర్చించి అవసరమైతే చిక్కులు రూపేనా ఇవ్వాలని సూచించామని అందుకు కలెక్టర్ గారు ఒప్పుకోవడం కూడా జరిగిందన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించాలని ఉద్దేశం తోనే నవరత్నాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అమలు చేస్తున్నా రన్నారు. గతంలో ఈ పథకాలు లేవని, తమ ప్రభుత్వం ప్రజలకు అందరికీ సంక్షేమ పథకాలు అందాలను ఉద్దేశంతోనే ఈ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు విమర్శిం చడం తగదని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని ప్రతి రైతుకు ఎరువులను అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, నాయకులు కాకుటూరు లక్ష్మణ రెడ్డి, జావిద్, ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఈదురు శ్రీనివాసులు రెడ్డి, గండవరపు సూరి ముత్యం గౌడ్, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా వేమన జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ , జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ చిరంజీవి ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ యోగి వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అన్నారు. "విశ్వదా భిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగు వారు ఉండ రన్నారు. వేమన సుమారు 1652 - 1730 మధ్య కాలములో జీవించారని తెలిపారు.సి.పి.బ్రౌన్ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తకం రూపంలో తొలిసారిగా వెలుగు లోకి వచ్చాయని, పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యా లు చెప్పి, ప్రజల్ని మెప్పించారని తెలిపారు. ప్రతి సామాజిక అస్తవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యత కోసమే చెడుగుడు పోటీలు

విశాలాంధ్ర- కోవూరు: గ్రామీణ ప్రాంతాల్లో నివ సించే యువకులకు ఆరో గ్యం లో భాగంగా క్రీడ లు పోటీలు ఎంతో అవసరం అని లేగుంట పాడు లో ఉన్న ప్రగతి యువ కేంద్రం అధినేత గున పాటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మకర సంక్రా తి సంబరాలను పునస్క రించు కొని ప్రతి ఏటా ఈ గ్రామంలో చెడు గుడు పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమం లో భాగంగా జాతీయ యువజన వారోత్సవాలు ముగింపు సందర్భంగా నెల్లూరు యువ కేంద్ర సహకారంతో ప్రగతి యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో విజేతలక దాత, ప్రముఖ ఆలయ అధికారి అరవ భూమి శ్రీనివాసులు రెడ్డి వితరణ తో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు నెల్లూరు యువ కేంద్ర అధికారులు బీబీ జాన్, వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధికారి మహేంద్ర పాల్గొన్నారు.

శరవేగంగా నెల్లూరు రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గ్రాండ్ ట్రంక్ రూట్లో ఉన్న నెల్లూరు రైల్వే స్టేషన్, అతి సుందరంగా ప్రపంచ స్థాయి సౌకర్యా లను కల్పించేందుకు రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. రోజురోజుకు రైలు ప్రయాణికుల విని యోగ దారుల సంఖ్య పెరుగుతోంది. ఈ స్టేషన్ నుండి రోజుకు సుమారు 30 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఒక ప్రత్యేకత కల్గిన స్టేషన్ గా గుర్తింపు పొందింది. ప్రస్తుత, భవిష్యత్తు లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరా లకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఈ స్టేషన్ లో మరింత ఉన్న త స్థాయి వసతులు కల్పించేందుకు ఈపిసి (ఇంజినీరింగ్ ,ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్) విధానంలో ఈ స్టేషన్ ను అభివృద్ధి పర్చేందుకు ప్రణాళికను రూపొందించారు. దక్షిణ మధ్య రైల్వే ఆగస్టు 2022లో ఎస్ సి ఎల్ ఇన్ఫ్రా టెక్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీతో ఈ కీలకమైన పనిని చేపట్టేందుకు ఒప్పందం కుదుర్చు కున్నారు. ఈ పనులను 21 నెలల కాల వ్యవధిలో మే, 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగం గా ఈ పనులు ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన పనులు పురోగతిలో వున్నాయి. సైట్ కార్యాలయాలు, కాంక్రీట్ టెస్టింగ్ ల్యాబ్ పనికి సంబంధించిన సామగ్రిని భద్రపరిచేందుకు తాత్కాలిక షెడ్ల నిర్మాణం పూర్తయింది. నెల్లూరు రైల్వే స్టేషన్ కు సంబంధించిన ప్రధాన మార్పులు, ఈ స్టేషన్ ను ఉన్నత స్థాయికి అభివృద్ధి పర్చేందుకు రూపొందించిన డిజైన్ను నిర్వహ ణ సంస్థ ఇదివరకే ఐఐటి-మద్రా స్ అధికారులు తనిఖీ చేసి డిజైన్ ను ఆమోదించింది. కోర్టు, జీఆర్పీ కార్యాలయాల తాత్కాలిక నిర్వహణ కోసం తాత్కాలిక షెడ్ల నిర్మాణం పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించారు. 1వ నంబర్ ప్లాట్ ఫాంలో ఎనిమిది కవర్ ఓవర్ ప్లాట్ ఫారాల (సిఓపి) నిర్మాణా నికి సంబంధించిన దిమ్మెల నిర్మాణం, 2వ, 4వ ప్లాట్ఫాంలో ఒక్కొక్క టి చొప్పున 4 దిమ్మెల నిర్మాణం పూర్తయింది. సిఓపి ఫాబ్రికేషన్

తాత్కాలిక కార్యాలయాల కోసం షెడ్ల నిర్మాణం పూర్తి

పనులు పురోగతిలో వున్నా యి. పాత కట్టడాలను కూల్చివేసి కొత్త నిర్మాణా లు చేపట్టేందుకు తవ్వకం పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులకు సంబంధించి నిర్మాణ సంస్థ 250 మెట్రిక్ టన్నుల స్టీల్ను కొను గోలు చేసింది. నెల్లూరు స్టేషన్లో ప్రారంభమైన పునరా భివృద్ధి పను లు బాగా పుంజుకున్నాయని ,పనులను ప్రతి దశలోనూ పర్య వేక్షిస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి పనులను ప్రాధాన్య తా ప్రాతి పదికన చేపట్టామని, ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

26న రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 26 ఉదయం10 గంటలకు ట్రాక్టర్ల ర్యాలీ నెల్లూరులోని ఏబీఎం స్కూల్ మైదానం నుండి స్కూల్ మైదానం నుండి ప్రారంభమై విఆర్ కాలేజ్ వరకు సాగుతుందని ఐక్యవేదిక నాయకులు చిరసాని కోటిరెడ్డి తెలిపారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఐక్యవేదిక నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ 500 రైతు సంఘాలు ఐక్యవేదికగా ఏడాది పాటు ఢిల్లీలో చలికి, ఎండకు, వానకు తడుస్తూ సుదీర్ఘ పోరాటం చేశారు. ఈ ఉద్యమంలో ఎంతో మంది రైతులు తమ ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి ఉద్యమాన్ని సాగించారని, అటువంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేసింద న్నారు. ఈ పోరాట సమయంలో జరిగిన పరిణామాలలో ఎంతోమంది రైతులు మృతి చెందిన విషయం తెలిసిందేనని వారికి నష్టపరిహారం అందిస్తామని, అలాగే రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటి వరకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పై రైతు సంఘాలు తమ నిరస నను వ్యక్తం చేస్తున్నాయి. అందులో భాగంగా ఈనెల 26వ తేదీ దేశ వ్యాప్తంగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నెల్లూరులో కూడా ఈ ర్యాలీ నిర్వహిస్తామని కోటిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రైతు సంఘాల నాయకులు గంగపట్నం రమణయ్య బలిజేపల్లి వెంకటేశ్వర్లు, షాన్వాజ్ పి.శ్రీరాములు, మూలేవెంగయ్య, గోపాల్, ఓ వి కృష్ణ పాల్గొన్నారు.

తాళ్లపాలెంలో మాలేపాటి పర్యటన

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తాళ్లపా లెం పంచాయతీలో కావలి టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బా నాయుడు గురువారం పర్య టించారు. పంచాయతీ లోని లింగంగుంట గ్రామంలో ఈనెల 22వ తేదీ జరగనున్న పొంగళ్ళ కార్యక్రమానికి ఆయనను గ్రామస్తులు ఆహ్వా నించారు. పొంగళ్ళ కార్యక్రమానికి తన వంతుగా సుబ్బానాయుడు వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. పంచాయతీలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన జంపాని శేషయ్య ఉత్తర క్రియల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శేషయ్య స్వగృహానికి చేరుకొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. రామచంద్రాపురం గ్రామంలోని టిడిపి అభిమాని కోసూరి సుధాకర్ ని అతని అంగడి వద్ద కలిశారు. విక లాంగుడైన అతనికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైన తాను అండగా ఉంటానని అతనికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కోసూరి సుబ్బారావు, మక్కి శ్రీహరి, కోసూరి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు జంపాని వెంకటేశ్వర్లు, రమణయ్య, సీనయ్య, కృష్ణయ్య, గ్రామస్తులు కాకి వెంకటేశ్వర్లు, కాకి గోపాల్, జడ్డా శేఖర్ బాబు, జడ్డా సుధాకర్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సామర్థ్యం చంద్రబాబుకే వుంది..

- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే గాడిన పెట్టగలరని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. గురువారం సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి టిడిపి కార్యక్రమం పట్టణంలోని 1వ వార్డు మద్దురుపాడులో నిర్వహించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ, చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ మాలేపాటి హల్చల్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి హయాంలోనే మద్దురుపాడులో రోడ్లు గాని, లైట్లు గాని వేయడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రోడ్ల నిర్మాణానికి తట్ట మట్టి వేసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని, ఒక్క చంద్రబాబు మాత్రమే ఇప్పుడు ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టగలరని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, 1వ వార్డు అధ్యక్షులు కొండా వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి కొమరా వెంకటేశ్వర్లు, వార్డు ముఖ్య నాయకులు పిలిమిట్ల సుబ్రహ్మణ్యం, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, గుడిపల్లి వేణు, మహేంద్ర, గోవర్ధన్, శంకరయ్య, కొండలరావు, మనోహర్, వెంకటేశ్వర్లు సీనయ్య, వేణు, జంపాని వెంకట్రావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్పొరేషన్ లో యోగి వేమన జయంతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యా లయంలో ప్రజా కవి యోగి వేమన జయంతిని గురువారం నిర్వహిం చారు. కమిషనర్ హరిత యోగి వేమన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సంస్కర్త గా తెలుగు జాతికి యోగి వేమన అందించిన సేవలను పలువురు అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర- ఉలవపాడు :మండ లంలోని అలగాయ పాలెంలో ప్రకాశం జిల్లా అండర్ 17 స్కూల్ గేమ్స్ బాలుర జట్టుకు ప్రాథమికంగా ఎంపికైన క్రీడాకా రులకు శిక్షణా శిబిరం గ్రామ కాపులు గురువారం సాయంత్రం ప్రారం భించారు. ఈ శిక్షణ శిబిరం ఈనెల 22వ తారీకు వరకు జరు గుతుందని అనంతరం జిల్లా తుదిజట్టును ఎంపిక చేసి కర్నూలులో ఈనెల 23వ తేదీ నుంచి జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు పంపుతామని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సిహెచ్ సుబ్బారావు గారు తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరంకు ఇన్చార్జిగా కరేడు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు కోచ్ లుగా వాయల బాబు, వాయిల నరేష్ వ్యవహరిస్తారని చెప్పారు. శిక్షణా శిబిరం ఏర్పాటు చేసిన అలగాయపాలెం గ్రామస్తులకు అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు వాయల యానాది, ప్రళయ కావేరి సోమయ్య, వాయల రాములు, వాయల వెంకటేశ్వర్లు, వాయల వెంకటేశ్వర్లు, ఎంపీపీ వాయల తిరుపతి పాల్గొన్నారు.

కోటంరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నందమూరి బాలకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టిడిపి నెల్లూరు సిటి ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసు లు రెడ్డి కి హిందూపురం ఎమ్మెల్యే నందమూ రి బాలకృష్ణ ఫోన్ చేసి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు.గురువారం సాయం త్రం ఫోన్ చేసిన ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పూర్తిగా ఆరోగ్యం కుదుట పడిన తర్వాతే పార్టీ కార్యక్రమాలు చూడాలని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచిం చారు. రాజకీయంగా ఉన్నత శిఖరాలకు అధిరోహిం చాలని తన పూర్తి సహకా రం ఉంటుందని భరోసా ఇచ్చారు. మీరు తనకు సోదరుడు లాంటి వారని అన్ని విధాలుగా అండగా ఉంటానని తన అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకు న్నారు. దీంతో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బాలయ్యబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

రామాలయం నిర్మాణానికి ఇంటూరి రూ.2 లక్షల విరాళం

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూ రు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మరో సారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా, వలేటి వారిపాలెం మండలం కొండ సముద్రం గ్రామంలో ఇంటూరి నాగేశ్వరరావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా రామాలయాన్ని నిర్మిస్తున్నామని, నిర్మాణానికి సహకరించాలని గ్రామస్తులు చెప్పగా, నాగేశ్వరరావు గారు నిర్మాణ వివరాలు తెలుసుకొని, అక్కడికక్కడే 2 లక్షల రూపాయలు విరాళాన్ని తనవంతుగా అందించారు. గ్రామస్తులు నాగేశ్వర రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఘట్టమనేని సుబ్బారావు, స్థానిక నాయకులు ఇంటూరి ఆదిశేషయ్య, నల్లమోతు రాంబాబు, మన్నం శ్రీనివాసరావు, ఘట్టమనేని మాధవరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

యోగివేమన ప్రజాకవి.. గొప్ప తాత్వికవేత్త: ఎంఈవో

విశాలాంధ్ర- నెల్లూరు: గురువారంయోగివేమన జయంతి వేడుకలు సీతారామ పురం కోటవీధిలోని ప్రాథమిక పాఠశా లలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహాకవి యోగివేమన చిత్రపటానికి నివాళులర్పించారు. అనం తరం ఎంఈఓ మస్తాన్ వలి మాట్లాడుతూ యోగివేమన జయంతి వేడుకలు ప్రతి ఏటా జనవరి 19వ తేదీన అధికారికంగా నిర్వ హించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిందన్నారు. ఓ చిన్న నిరుపేద కుటుంబంలో జన్మించిన వేమన మహాకవిగా గుర్తింపు పొందారన్నారు. యోగి వేమన అంటే తెలియని వారు ఉండరని ఆయన పద్యాలు పలకని వారు ఉండరని అని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీ లించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు రామకృష్ణం రాజు, ఉపాధ్యాయులు కలివెల రవిచంద్ర దేవరాజ్ తదితులున్నారు. అదేవిధంగా స్థానిక వేద గర్ల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వేమన జయంతి వేడుకలు జరిగాయి.

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, సచివాలయాల్లో, పాఠశాలల్లో సంఘసంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో ఎం భాస్కర్ ఆధ్వర్యంలో యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఏ ఎస్ పేట సచివాలయంలో యోగి వేమన జయంతి ఘనంగా నిర్వ హించారు. ఏ. ఎస్.పేట సర్పంచ్ భర్త జీలాని బాషా , మాజీ ఎంపీటీసీ షబ్బీర్ బాషా,ఈ ఓ పీ ఆర్ డి యస్దాని బాషా ,విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు పఠాన్ నాయబ్,వినాయక్ తదితరులు పాల్గొన్నారు. నివాళు లర్పించారు. యోగి వేమన జయంతిని ఏటా జనవరి 19న ఆంధ్రప్రదే శ్ ప్రభుత్వం, అధికారికంగా జరుపు కునేందుకు ఇటీవల జీవో జారీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు కూలీల సమీకరణ చేయాలి: సర్పంచ్

విశాలాంధ్ర - ఉలవపాడు: చాగల్లు గ్రామ పంచాయతీ సచి వాలయం లో యమ్ జి యన్ ఆర్ఈజియస్ వారు ఏర్పాటు చేసిన సమీకరణలో పాల్గొని జాబ్ కార్డు కల్గినవారు వారి పని హక్కు ను సద్వినియోగం చేసు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి మట్లాడుతూ 2022-23 సంవత్సరం లోని వంద రోజులూ పని పొందాలని ప్రతి వాలంటీరు తన క్లస్టర్ కుటుం బాలలోని పని కోసం సమీకరించి ఎన్.ఆర్ఈజియస్ ద్వారా లబ్ది పొందేలా వేతన దారులను సమీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లేళ్లపల్లి చంద్ర సుబ్బా రావు, కాశ్రాల శ్రీను, వాలంటీర్లు, పని వేతన దారులు, సచివాలయం సిబ్బంది, ఉపాధిహామీ సాంకేతిక సహాయకులు, రాష్ట్ర సహాయకు చిరుతోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ పోరుబాట పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కోవూరు: ఫిబ్రవరి 22న విజయవాడ లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోరుబాటను విజయవంతం చేయాలని కోరుతూ మహా ధర్నా పోస్టర్లు కోవూరు ఎన్జీవో హోంలో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కె ఫాతిమా, కోవూరు నియోజకవర్గం కార్యదర్శి ఎస్కె మున్వర్, కోవూరు మండల కార్యదర్శి టి శంకర్, కోవూరు టౌన్ కార్యదర్శి ఎస్కె. యస్దాని, పిఆర్ఆర్ కాలని శాఖ కార్యదర్శి ఎస్కె బాబు, శాఖ సభ్యులు గౌసియా, ఎస్కె హసీనా పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు రూ.30 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం: అనారో గ్యంతో బాధపడుతున్న నలుగురు కార్యకర్తలకు కందుకూరు నియోజ కవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆర్థిక సహాయం అందించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా, వలేటీవారిపాలెం మండలం కొండసముద్రం గ్రామంలో గురువారం నాగేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. మన్నం సుబ్బారావు నల్లమోతు పద్మ, తాటిపర్తి మాతమ్మ, తాటిపర్తి బసమ్మ ల ఇళ్లకు వెళ్లినప్పుడు, వారు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గుర్తించి పరామర్శిం చారు. అక్కడికక్కడే సుబ్బారావు, పద్మకు చెరొక 10వేలు, మాతమ్మ, బసమ్మలకు చెరొక 5 వేలు చొప్పున, మొత్తం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, గ్రామ టిడిపి అధ్యక్షుడు ఘట్టమనేని సుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

54వ డివిజన్ లో పవనన్న ప్రజాబాట

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూ రు సిటీ నియోజకవర్గంలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వి రామంగా, నిరాటం కంగా సాగిస్తున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 248వ రోజున 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ రాయపాలెం ఆర్చ్ సెంటర్ ప్రాంతంలో సాగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పిం చారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూ రు సిటీ నియోజకవర్గంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని అపూర్వంగా ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నేటితో 11వ డివిజన్ పూర్తయిందని 54వ డివిజన్ లో పవనన్న ప్రజాబాట జరుగనుందని తెలిపారు. 54వ డివిజన్లో మొదటి రోజున జనార్దన్ రెడ్డి కాలనీ ఇస్మాయిల్ పేట ప్రాంతంలో కార్యకర్తల ఉత్సాహం నడుమ ప్రారంభిస్తామని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసు కోవాలనే ఉన్నత లక్ష్యంతో సాగుతున్న ఈ కార్యక్రమానికి బాసటగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ తోడుగా నిలుస్తామని, ఈ మూడున్నరేళ్ళ వైసీపీ అధ్వాన్న పాలనలో ఏమాత్రం కూడా అభివృద్ధికి నోచుకోని నెల్లూరు సిటీ నియోజక వర్గాన్ని తామొచ్చాక సమగ్ర అభివృద్ధి చేస్తా మని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజక వర్గంలో అభివృద్ధి భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు..

- ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ఏర్పాటు

విశాలాంధ్ర - కావలి : నియోజక వర్గంలో అభివృద్ధి భూతద్దం పెట్టి వెతికినా కానరాదని ప్రజాస్వామిక హక్కు ల పరిరక్షణ వేదిక సభ్యులు పేర్కొన్నారు. అభివృద్ధి కావాలి, దోపిడీ పోవాలి, సేవ్ కావలి నినాదం తో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదికను అఖిలపక్ష నేతలు ఏర్పాటు చేసుకున్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సభ్యులను ఎన్ను కున్నారు. ఈ వేదికకు కన్వీనర్ గా కరవది భాస్కర్, సభ్యులుగా కె. నాగ రాజు(సిపిఐ), పి. పెంచలయ్య (సిపిఎం), చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), జ్యోతిబాబు రావు (టీడీపీ), లక్ష్మీ రెడ్డి (సిపిఐ ఎంఎల్), జి. నాగార్జున (జనసేన) ఏసురత్నం (ఎంఎస్ పి), పెంచల నరసింహ (డివైఎఫ్ఐ), కృష్ణ మోహన్ (సీఐటీయూ), హఫీజ్ (ముస్లిం మైనార్టీ), ప్రవీణ్ (జన చైతన్య వేదిక), దేవ కుమార్, కత్తి శివయ్య లను నియమించారు. కావలి నియోజక వర్గంలో అభివృద్ధి భూతద్దం పెట్టి వెతికినా కానరాదని, 9సం. లు అధికారంలో కొనసాగుతున్న ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యాడని అన్నారు. కేవలం దోపిడీలో మాత్రమే సఫలం అయ్యాడని అన్నారు. పట్టణా నికి తాగునీరుకు చెందిన అమృత పథకం గత ప్రభుత్వంలో 80 శాతం పనులు పూర్తి అయినప్పటికీ, మిగతా పనులు పూర్తి చేయలేకపోయారని అన్నారు. కావలి పట్టణంలో 10కి పైగా మురికి వాడలు ఉన్నాయని, వాటికి 12 శాతం నిధులు కేటాయించాలని ఉన్నా కూడా అమలు చేయలేని దుస్థితిలో మున్సిపల్ అధికారులు, కావలి ఎమ్మెల్యే ఉన్నా డన్నారు. దగదర్తి ఎయిర్ పోర్ట్ తరలిపోవడం, తుమ్మల పెంట రోడ్డు, బట్లదిన్నె రోడ్డు వేయాలేకపోవడం, పెద్దపవని రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోవడం, ట్రంకు రోడ్డు విస్తరణ పనులు ఆగి పోవడం ఎమ్మెల్యే వైఫల్యానికి నిదర్శన మన్నారు. కావలి మున్సిపాల్టికి పాలకవర్గం లేకుండా చేసి మున్సిపల్ కమీషనర్, ఎమ్మెల్యే లు ఇద్దరు నీకెంత, నాకెంత అన్న పద్ధతిలో దోపిడీ చేస్తున్నారని అన్నారు. అక్రమ మట్టి తవ్వకాలు, అక్రమ లే-అవుట్లు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణ లు తప్ప అభివృద్ధి లేదని అన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటో, చేసిన దోపిడీ ఏమిటో గమ నించాలని కోరారు. కావలి నియోజక వర్గంలో అభివృద్ధి కోసం, దోపిడీకి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు, ప్రజాస్వా మిక వాదు లు, మేధావులు కలసి రావాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ గున్నం మధుమోహన్‌కు ప్రశంసలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలోని వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ గున్నం మధుమోహన్ ను రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం. టి. కృష్ణ బాబు అభినందించారు.డాక్టర్ జి మధు మోహన్ మారుమూల ప్రాంతమైన వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో తన భార్య సుజాతను ఈనెల 11వ తేదీన చేర్పించి అక్కడి వైద్య సదుపాయాలను వినియోగించుకొని తన భార్యకు విజయవంతంగా కాన్పు నిర్వహించారు. ఆమె ఒక ఆడబిడ్డను ప్రసవిం చింది.తల్లి బిడ్డ సురక్షితంగా ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఈ మేరకు డాక్టర్ జి. మధుమోహన్ ను అభినందిస్తూ గురువారం స్వయంగా లేఖ రాశారు. వైద్య సంస్థల్లో మెరుగైన వైద్య సదుపాయాలు ఉన్నాయని సామాన్య ప్రజల్లో గొప్ప విశ్వాసాన్ని నింపి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆ లేఖలో ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.వారి సతీమణి కి శు భాకాంక్షలు తెలుపుతూ బిడ్డకు శుభాశీస్సులు అందిస్తున్నామని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల సేవల జిల్లా సమన్వయకర్త డాక్టర్ రమేష్ నాథ్ మాట్లాడుతూ డాక్టర్ మధుమోహన్ను కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అభినందించా రన్నారు. కలెక్టర్ ప్రోత్సాహంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చామన్నారు. అంతే కాకుండా జాతీయ రహదారి నుండి వింజమూరు గ్రామానికి సిమెంట్ రహదారి నిర్మాణం కోసం కలెక్టర్ జిల్లా గనుల నిధి నుండి 50 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆ నిధులతో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. గతంలో ఇక్కడ కాన్పులు జరిగేవి కావని గత ఏప్రిల్ మాసం నుండి ఇప్పటివరకు ఇరవై ఒక్క కాన్పులు జరగడం గొప్ప విశేషం అన్నారు. ఈ కేంద్రంలో డాక్టర్ మధుమోహన్ తో పాటు బిల్లా శ్వేత విధులు నిర్వహిస్తున్నారని డాక్టర్ రమేష్ నాథ్ తెలిపారు.

మాది కంపెనీ కాదు.. స్వచ్ఛంద సేవా సంస్థ

టిడిపి నాయకులు, రాజేష్ వర్గీయుల హితవు

విశాలాంధ్ర - నెల్లూరు: టీడీపీ మాజీ శాసనసభ్యులు దివి శివరాం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సభలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ను అతని అనుచర గణంను రాజేష్ కంపెనీ డిస్టర్బ్ చేస్తోందని చేసిన వ్యాఖ్య లను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి నాయకులు, రాజేష్ వర్గీయు లు పొడపాటి శ్రీనివాసులు, ఘట్టమనేని చెంచు రామయ్య ,పొడపాటి వంశీ, పాలడుగు మనోజ్, కె వసంత ,హరిబాబు తెలిపారు. గురువారం స్థానిక ఇంటూరి రాజేష్ కందుకూరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లో టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తున్న రాజేష్ ను అతని అనుచరగణాన్ని ఉద్దేశిస్తూ రాజేష్ కంపెనీని ఆయన మాట్లాడటం శోచనీయమని చెప్పారు. మాది కంపెనీ కాదని... స్వచ్ఛంద సేవా సమస్థని ఉద్ఘటించారు. వర్ధంతి సభలో రాజేష్ కంపెనీ డిస్టర్బ్ చేస్తుందని చేసిన వ్యాఖ్యా నాలు తీవ్రంగా బాధించాయని చెప్పారు. 2019 ఎన్నికలలో టిడిపి ఓటమి చెందిన తర్వాత కందుకూరులో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏ నాయకులు ముందుకు రాని సమయంలో టిడిపికి తన వంతు సహాయ సహకార అందిస్తానని ముందుకొచ్చి నిలబడిన నాయకుడు ఇంటూరి రాజేష్ అని తెలి పారు. ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల సమయంలో కందుకూరు నియో జ వర్గంలో టిడిపికి అండగా నిలిచిన నాయకుడు రాజేష్ని వెల్లడించారు. ఇంటూరి రాజేష్ నాయకత్వాన్ని బలపర చాలంటూ దివి శివరాం ప్రచారం చేయ లేదని ప్రశ్నించారు. శరణమా... అరణ్య వాసమా వ్యాఖ్యానాలను గమ నిస్తే ఇంటూ రాజేష్ ఇన్ చార్జీకి శరణుకోరాలంటూ ఉందని, అరణ్యవాసం అంటే కందుకూరు నియోజకవర్గం నుంచి వెళ్లిపోవాలా అన్నట్లు ఉందని ఇటువంటి మాటలు వలన తమకు తీవ్రంగా మనస్థాపం కలిగిందని వారు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని నిరుపేద టిడిపి కార్యకర్తలకు అండగా నిలవడం నేరమా కందుకూరు నియోజకవర్గం లోని టిడిపి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందించకూడదా ప్రశ్నిం చారు. టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజేష్ వర్గీయులు బహాటంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటూ రాజేష్ వర్గీయులు పాల్గొన్నారు.

జేసీఎస్ వైసిపి రాపూరు మండల ఇన్‌చార్జిగా డి.లక్ష్మీనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-రాపూరు: వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజక వర్గ సమ న్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మండలాల వారిగా నూతన ఇంచార్జీలను నియమించారు. రాపూరు మండలానికి జేసీఎస్ మండల ఇన్‌చార్జిగా రాపూరు మేజర్ పంచాయతీ లోని బిట్ 2 సచివాలయ పరిధిలోని సైదాదు పల్లి స్థానికులు దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డిని రాపూరు మండల ఇన్‌చార్జిగా నియమించారు. మండలాల వారీగా, కలువాయికి మాదాసు పవన్, సైదా పురానికి మన్నారపు రవికుమార్, వెంకటగిరి రూరల్‌కు ములవాయ వేంకటేశ్వర్లు, వెంకటగిరి మున్సిపాలిటీకి పులిప్రసాద్ రెడ్డి, డక్కిలికి చింతల శ్రీనివాసులరెడ్డి, బాలియపల్లికి తాలూరి వెంకట బంగారు ప్రసాదును మండల ఇన్‌చార్జులుగా నియమించారు.

సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలి

ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థలో సుదీర్ఘ కాలం సేవలు అందించి ప్రస్తుతం విశ్రాంతంగా ఉన్న కార్మికుల ఆరోగ్యం దృష్టిలో వుంచుకుని సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయా ణానికి అనుమతి కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియే షన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎస్.వి. సుబ్బారావు, కె.వి.ఎస్.ఆర్.ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మెమోరాండం రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఎ.పి.యస్.ఆర్.టి.సి సంస్థలో సుమారు 15 నుండి 37 సంవత్సరాలు నిర్విరామంగా పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన కార్మికులలో సుమారుగా 30 వేలకు పైగా ఉన్నారని 75 సంవత్సరాలు నుండి 80 సంవత్సరాల వరకు వయస్సు పైబడిన వివిధ అనారోగ్యా లతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో సతమత మవుతున్నారని అలాంటి అనారోగ్య కార్మికులు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునేందుకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని కోరారు. విద్యాధరపురం, హైదరాబాద్, చెన్నై నగరాలకు వెళ్లాలంటే అల్ట్రా డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులలో మాత్రమే అనుమతి ఉందని, ప్రస్తుతం అన్ని డిపోలలో దూర ప్రాంతాలకు వెళ్లేందుకు అల్ట్రా డీలక్స్, ఎక్స్ ప్రెస్ సర్వీసు లను రద్దుపరచి సూపర్ లగ్జరీ బస్సులను మాత్రమే తిప్పుతున్నారని, ఉద్యోగ విరమణ పొంది ఆనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు దూరప్రాంతాలకు వెళ్లాలంటే రెండు లేదా మూడు బస్సులు మారాల్సి వస్తోందని దీంతో తీవ్ర అసౌకర్యానికి గురికావాల్సి వస్తుందని వివరించారు. రిటైర్డు కార్మికులకు సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణాలు చేసేందుకు అనుమతించాలని సంస్థలో విధి నిర్వహణలో ఉంటూ ఆకస్మా త్తుగా మరణించిన కార్మికుల కుటుంబాల వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా దహన సంస్కారాలకు రూ.25,000 రూపాయలు ప్రస్తుతం అందజేస్తున్నారని అదే మాదిరి రిటైర్ అయిన కార్మికులు మరణించినా వారి కుటుంబ సభ్యులకు కూడా 15 వేల నుండి 25 వేల వరకు పెంపుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్.టి.సి రిటైరు కార్మికులకు పెన్షన్ నెలకు కేవలం ఇ.పి.యస్ 1000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అది కుటుంబ ఖర్చులకు చాలక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ వృద్ధాప్య పెన్షను ఎలాంటి నిబంధనలు లేకుండా ఇస్తే రిటైర్డ్ ఆర్.టి.సి. కార్మికులు సుఖసంతోషాలతో జీవిస్తారన్నారు. అపరిష్కృత విశ్రాంత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలోలో వృద్ధాప్యంలో తామందరం అమరావతికి పాదయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

నేటి నుండి విద్యార్థులకు గ్రిక్స్ పోటీలు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ స్థాయి గ్రిక్స్ పోటీలు పాఠశాల విద్యార్థులకు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుండి ప్రారంభం అవుతాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రెసిడెంట్ ఏ.బి.నీరజ, కావలి జోన్ జోనల్ సెక్రెటరీ, వ్యాయామ ఉపాధ్యాయుడు పి. చిరంజీవి తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వంచే గుర్తిం పబడిన అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, కేజీబీవీ, మోడల్, రెసిడెన్షియల్ , ప్రైవేటు పాఠశాలలు గ్రిక్స్ పోటీలలో పాల్గొనుటకు అర్హులని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గాని, వ్యాయామ ఉపాధ్యాయులు గాని శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంట్రీ ఫీజు కట్టవలెనని తెలిపారు. వెంటనే ఫిక్చర్స్ వేసే కార్యక్రమం కూడా జరుగుతుందని తెలిపారు.

అప్రమత్త డ్రైవింగ్‌తో ప్రమాదాలను నివారించాలి

- కావలి సబ్ డివిజన్ పోలీస్ అధికారి వెంకటరమణ

విశాలాంధ్ర - కావలి : వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరగకుండా నివారించాలని కావలి సబ్ డివిజన్ పోలీస్ అధికారి వెంకటరమణ తెలిపారు. గురువారం కావలి ఏపీఎస్ ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు, రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులు, కార్మికులు, టాక్సీ, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ కేవలం మానవ తప్పిదాల వలన మాత్రమే 80 శాతం రహదారి ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తే తమ వాహనంతో పాటు ఎదుటి వాహనదారులు, పాదచారులు క్షేమంగా ఉంటారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సుందరరావు మాట్లాడుతూ మానవ తప్పిదాల వలన 80శాతం రోడ్డు ప్రమాదాలు జరిగితే, వాహన, రోడ్డు కండిషన్ సరిగా లేకపోవడం వలన, వాతావరణ పరిస్థితుల కారణంగా మిగతా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని, వాహన స్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, పొగమంచు, వర్షం ఉన్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగి డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు. ఏపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్టీసీలో అతి తక్కువ ప్రమాదాలు నమోదు అవుతున్నాయని, అందుకు కారణం తాము తీసుకుంటున్న జాగ్రత్తలే అని అన్నారు. డ్రైవరుకు బ్రీతింగ్ టెస్ట్ అనంతరమే బస్సు తోలెందుకు అనుమతిస్తామని, ఒకవేళ బ్రీతింగ్ టెస్ట్ లో దొరికిపోతే కఠినచర్యలు చేపడతామని, అలాగే తరచూ డ్రైవర్లకు రిఫ్రెష్మెంట్ ట్రైనింగులు ఇస్తామని, బస్సు కండిషన్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి 1వ పట్టణ సిఐ శ్రీనివాసరావు, కావలి రూరల్ సిఐ రాజేష్, కలిగిరి సిఐ సాంబశివరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రవాణాధికారి కరుణాకర్, ఆర్టీసీ గ్యారేజ్ ఇంచార్జి ఖాజామొహిద్దీన్, సబ్ డివిజన్లోని పలువురు సబ్ ఇన్స్పెక్టర్లు, బస్సు, టాక్సీ, ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ గ్యారేజ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ

శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సుందరరావు తెలిపారు. కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ శీనా నాయక్, డిఎస్పీ వెంకటరమణ, పోలీస్, రవాణా, ఆర్టీసీ, ఆటో, టాక్సీ కార్మికులు పాల్గొంటారని అన్నారు. శనివారం డ్రైవర్ లకు ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు, రెడ్ క్రాస్, పూర్ పీపుల్ వాలంటరీ ఆర్గనైజేషన్ తదితర సంస్థల ప్రతినిధులు సహకరిస్తారని అన్నారు.

సమాజాన్ని చైతన్యపరిచిన వేమన గొప్ప దార్శనికులు, సంఘ సంస్కర్త - కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమాజాన్ని చైతన్యపరిచిన యోగివేమన గొప్ప దార్శని కులు, సంఘ సంస్కర్త అని వారు చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ కెవిఎస్ చక్రధర్ బాబు పిలుపు నిచ్చారు. గురువారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ కెవిఎస్ చక్రధర్ బాబు సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ తో కలిసి యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగి వేమన గొప్ప మహనీయులని, వారిని స్మరించుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. వారు తెలుగు జాతికి, తెలుగు భాషకు చేసిన ఎనలేని సేవలు స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు. వేమన పద్యాలు అజరామరమని కొనియాడారు. తెలుగు సాహిత్యం లోను, తెలుగువారి జీవితంలో వేమన పద్యాలు ఎప్పటికీ విడదీయరాని బంధం కలిగిఉన్నా యన్నారు. ప్రతి విషయంలో పెద్దలు వేమన పద్యాల గురించి ఉదాహరణగా చెబుతారన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుండి పాఠశాలల్లో ఎలా అయితే నేర్పిస్తున్నామో పెద్దయ్యాక కూడా వారికి ఉపయోగపడే గొప్ప విషయాలు వేమన పద్యాల్లో ఉన్నాయన్నారు. ఇటువంటి పద్యాలు ప్రతి ఒక్కరికి కంఠతహ రావడం అవి గుర్తుండడంతో పాటు అందులోని సారాంశాన్ని గ్రహించి జీవితాన్ని మరింత మెరుగుపరు చుకుం టున్నా రన్నారు. 400 సంవత్సరాల అయినప్పటికీ వేమన పద్యాలు ఇప్పటికీ తగినట్లుగా, కొత్తగా అవసరమైనట్లుగా ఉండటం చాలా గొప్ప విషయమన్నారు. తెలుగు వారు, తెలుగు భాష ఉన్నంతవరకు వేమన పద్యాలు చిరస్థాయిగా నిలిచి ఉంటా యన్నారు. ఎవరు మరిచిపోలేని సాహితీ సంపదను వేమన మనకు అందిం చారని కీర్తించారు. జీవితంలో అన్ని విషయాల్లోనూ ఆయన స్పందించారని అప్పటి సమాజంలో ఉన్న రుగ్మతలు గాని, వ్యసనాలు గాని గమనించి వాటి నుంచి బయట పడగలమని గుర్తించి తనతో ఆగిపోకూడదనే ఉద్దేశంతో భావితరాల వారికి చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు పామరులకు చదువుకున్న వారికి అందరికీ అర్థ మయ్యే రీతిలో అందించిన గొప్ప మహనీయులని, అవి ఎప్పటికీ అజ రామరంగా ఉన్నాయన్నారు. వేమన సాహితీ సంపద 200 సంవత్సరాల పాటు ప్రచురణకు నోచుకోలేదని ప్రజల నోళ్లల్లో నానుతూ ఉండేదన్నారు. అప్పటి బ్రిటిష్ అధికారి చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ప్రజల లో ప్రచారంలో ఉన్న వేమన పద్యాలను విని వాటిని పరిశోధించి అన్నింటిని పుస్తక రూపంలో ప్రచురణకు పూనుకున్నారన్నారు. శతకం అంటే 100 పద్యాలని ఈ రెండు వందల సంవత్సరాలుగా ఇంకా కొన్ని వందల పద్యాలు చాలా మంది కవులు జత చేయడంతో 400 పద్యాలకు పైగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. వేమన పద్యాలలో జీవిత సత్యాలు ఉన్నాయని, అవి నేర్చుకోదగ్గ విషయాలని ముందు తరాల వాళ్లకు కూడా నేర్పించవలసిన విష యాలు ఉన్నాయ న్నారు. తెలు గు సాహిత్యాన్ని, తెలుగు భాష ను నిలబెట్టే వేమన పద్యాలు నేర్చు కుందామని, అందరికీ నేర్పి ద్దా మని చెప్పారు. వాటిని అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ ప్రయ త్నం చేయాలన్నారు. కవులు వినిపించిన వేమన పద్యాలు, కవితలతో ఉగాది పండుగ ముందుగానే వచ్చినట్లు ఉందని చెప్పారు. అంతకు ముందు పలువు రు కవులు, విద్యార్థులు వినిపించిన వేమన పద్యాలు కవితలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. వేమన పద్యాలను వినిపించిన చిన్నారులను జిల్లా కలెక్టర్ అభినందిం చడంతో పాటు కవులకు శాలువలు, జ్ఞాపికలతో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారి కనకదుర్గ భవాని డీఈవో వీఎస్ సుబ్బారావు ఆర్ఐఓ ప్రసాదరావు సర్వశిక్ష ఏపీసి ఉషారాణి, పలువురు కవులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కోళ్లదిన్నెలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని కోళ్లదిన్నెలో గురువారం కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఏను గు ల బావి గ్రామ సర్పంచ్ కొత్త పల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కోళ్లదిన్నె హరిజనవాడ గ్రామాలలో పర్యటించి గత మూడు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రం మరింత పూర్వ అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, విశ్వనాథరావుపేట ఎంపీటీసీ సుందర రాజు, ఎంపీడీవో గోవిందరావు, బిట్రగుంట ఎస్సై శనగలరామయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోరుబాట గోడపత్రికను ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జగనన్న ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు డిమాండ్ చేశారు. గురువా రం సీపీఐ కార్యాలయంలో సీపీఐ పోరుబాట గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారానికి రాకముందు ఒక మాట అధికారానికి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడుతూ పేద ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన నవరత్నాలలో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు పేరుతో నిర్మాణం చేపడుతున్న నిర్మాణాలకు రు 1,80,000 లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు.అనేక ప్రాంతాల్లో లబ్దిదారులు తక్షణం ఇంటి నిర్మాణం చేపట్టకపోతే రద్దు చేస్తామంటూ వాలంటీర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు .రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఇంతవరకు నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నదని ఆయన విమర్శిం చారు. ఈనెల 30 వరకు జగనన్న ఇల్లు నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. ఈనెల 30న లబ్దిదారులతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు ఫిబ్రవరి 22న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య పదో వార్డు శాఖ కార్యదర్శి ద్రోణాదుల ఆదినారాయణ, ఏఐటీయూసీ నాయకులు షేక్ హుస్సేన్ ,బాలబ్రహ్మాచారి ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు చేవూరు దుర్గాప్రసాద్ రైతు సంఘ నాయకులు ఎం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా సాగిన క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పాతూరు శ్రీనిధి గోల్డ్ డెవలప్మెంట్ టౌన్షిప్ లేఅవుట్ లో మినీ క్రికెట్, టెన్నిస్ బాల్ టోర్నమెంట్స్ ఉత్కంఠ భరితంగా సాగాయి. ఫైనల్ మ్యాచ్ వారియర్స్ వర్సెస్ సన్నీ లెవెల్స్ మధ్య గురువారం హెరాహెరీగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి విచ్చేసి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. తదుపరి సరదాగా కాసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసిన ఎమ్మెల్యే క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఫైనల్ మ్యాచ్ గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైయస్ఆర్ సీపీ నాయకులు జెనిగిర్ల మహేంద్ర యాదవ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులు, సాదక్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు ఈతముక్కల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వే షన్ కల్పించాలని మహిళా రిజర్వేషన్ బిల్లు సాధన సమితి కన్వీనర్ కే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళ సంకల్ప యాత్ర నెల్లూరులోని కొత్తూరు లో పర్యటించింది. చట్టసభలలో మహిళలకు కనీసం 33శాతం రిజర్వే షన్ కల్పించకపోవడం వల్ల ఈ 75 సంవత్సరాలు మహిళలకు అన్యా యం జరిగిందని రాబోయే బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు .సంకల్ప యాత్రలో భాగంగా రవి చంద్ర గిరిజన కాలనీలో పేద మహిళల కడుదుర్భర పరిస్థితిలను ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. మహిళలు సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఆర్థికంగా ప్రధానంగా రాజ్యాధికారం చేపడితేనే వారి సమస్యలు వారి పరిష్కరించుకుంటారని వారి కాళ్ళపై వారు నిలబడ తారని సంజయ్ తెలిపారు. సంజయ్ మాట్లా డు తూ ప్రధానంగా వారి జీవనం పట్టణంలో పాచి పని చేసుకోవడం, చిత్తుకాగితాలు ఏరుకోవడం, అడుక్కోవడం ద్వారా పొట్ట పోసు కుంటున్నామని తెలిపారు. తద్వారా కనీసం వారి పిల్లలను చదివించు కోలేని దుస్థితిలో ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో కొంత ఆదు కుంటున్న,సరి పోవటం లేదని కనీసం ప్రభుత్వ నిర్మించిన ఇళ్లల్లో మట్టి పూడుచుకోలేక గుంత ఇళ్లల్లో ఉన్నారని స్లాబులు ఉరుస్తు న్నాయని ప్లాస్టరింగ్ లేక బయట పడు కుంటున్నారని మహిళలు వారి ఆవేదన వెళ్లగక్కారని తెలిపారు. అధికారు లు లోతైన అధ్యయనం జరిపి ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ పి సుధాకర్ రెడ్డి, వనం ఫౌండేషన్ చైర్మన్ వనం శ్రీరాములు, డబ్ల్యూ డబ్ల్యూ సిఆర్ ఏ కోఆర్డినేటర్ సాయి ,అంకమ్మ పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - కావలి : ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కావలి ఆర్డీవో వి. కే. శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. రూరల్ మండల పరిధిలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. కావలి రూరల్ మండల పరిధిలో గౌరవరం, రుద్రకోట, ఆనెమడుగు లేఅవుట్లలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను స్వయంగా తనిఖీ చేశారు ఉగాది నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి సిమెంటు, స్టీలు, ఇసుక, కంకర సరఫరా చేయవలసినదిగా సంబంధిత హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎక్కడా నాణ్యత లోపించకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. లబ్ధిదారులు కూడా అధికారులకు సహకరించి వెంటనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమేష్ నాయక్, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, తహసిల్దార్ మాధవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ నరేంద్ర, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఏరియా హాస్పిటల్ ను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను పరామర్శించి, వైద్య సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు జనిగిర్ల మహేంద్ర యాదవ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులు, సాదక్ రెడ్డి, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఎస్‌యూలో యోగి వేమన జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని శ్రీపొట్టి శ్రీరాములు భవనంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి మాట్లాడుతూ యోగి వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ యోగి వేమన ప్రజాకవి, సంఘ సంస్కర్త. "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగు వారు ఉండరన్నారు. సి.పి.బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు1839లో పుస్తకం రూపంలో తొలి సారిగా వెలుగులోకి వచ్చాయని, పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి, ప్రజల్ని మెప్పించారని తెలిపారు.ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పడం వేమన ప్రత్యేకత అన్నారు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించారన్నారు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్తవ్యస్తత మీద వేమన కలం ఝుళిపించారని తెలిపారు. 1972 లో భారత తపాలాశాఖ స్టాంపు ని కూడా విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్రా రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయ ఆనంద్ కుమార్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారు లు డా.కే. సునీత, డా. కే. విద్యా ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ కె.వి. రెడ్డి డైనమిక్ లీడర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూ రు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యా లయంలో డాక్టర్ కెవిరెడ్డి సంతా ప సభను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరో గ్య శాఖ అధికారి డాక్టర్ పెంచల య్య మాట్లాడుతూ డాక్టరు కెవిరెడ్డి డైనమిక్ లీడర్ అని పేర్కొ న్నా రు. ఈ సందర్భంగా విశ్వక్ రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అరెకొండ హరిబాబు జిల్లా సెక్రెటరీ కల్పం శ్రీనివాసులు, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, ఏపీ జీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్ రావు, ఏపీ జీఐఏ జిల్లా అధ్యక్షులు వై.రమణారెడ్డి,డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు అధికారులు ఉద్యోగులు వారి సేవలను కొనియాడారు. అధికారులను, ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా చూసుకుంటూ ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేసిన డైనమిక్ లీడర్ డాక్టర్ కె.వి రెడ్డి అని కొనియాడారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ఆవిష్కరించారు.

సిమెంట్ ట్యాంకర్ల రాకపోకలను నిషేధించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరం లోని 16.వ డివిజన్ ఆదిత్య నగర్ వద్ద ఇటీవల వరుసగా ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పో తు న్నారని ఇందు కు కారణమైన సిమెంట్ ట్యాంకర్ల రాకపోకలను నిషేధించాలని డిమాండ్ చేశారు. సీపీయం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఇటీవల పలువురు సిమెంట్ ట్యాంకర్ల వల్ల ప్రమాదంలో మృతి చెందారని వారికీ ఎక్స్ గ్రేషియా 20 లక్షలు చెల్లిం చాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే ట్యాంకర్లు అతివేగంగా వస్తూ ఈ ప్రాంత ట్రాఫిక్ సమస్యలకు నెలవుగా మారిందని ఆయన అన్నారు. ఇకనైనా కలెక్టర్ జోక్యం చేసుకొని 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ ఆదిత్య నగర్ గుండా వెళుతున్న ట్యాంకర్లను నిషేధించాలని కోరారు.

ఆదాని కృష్ణపట్నం పోర్టులో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. పోర్టు ఉద్యోగులు కార్మికులు వారి కుటుంబ సభ్యుల సభ్యులతో ఆదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వంద లాది మంది పాల్గొని సందడి చేశారు. ముందు ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా పాటకచేరీ, ఆటలు పాటలతో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సందడి చేశారు. సంక్రాంతి సంబరాలను ఉద్దేశించి పోర్టు సీఈఓ జిజేరావు మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు ఎప్పుడు పనే కాకుండా పండగలు సమయంలో వారి వారి కుటుంబ సభ్యులతో అందరూ ఒకే దగ్గర కలిసి సంక్రాంతి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల కు అద్దం పట్టేలా ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహిం చామన్నారు. అందులో భాగంగానే మహిళలకు రంగవల్లి పోటీలు గాలి పటాలు పోటీలు తోపాటు హరిదాసులు, గంగిరెద్దుల విన్యాసాలు, ఎంత గానో ఆక ట్టుకున్నా య న్నారు. ఈ సంక్రాం తి సంబరా ల్లో ఉద్యోగులు ఎం తో ఉత్సాహం గా ఆటపాట లతో అలరించా రు. రంగవ ల్లి పోటీలు, గాలి పటాలు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నా రు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులను ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జిజే రావు, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి. వేణుగోపాల్, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఆపరేషన్స్ హెడ్ మోహిత్ శకావత్ హెచ్ ఆర్ డిజిఎం, సిహెచ్. శ్రీనివాస్, సిసిఎం హెడ్, రామానంద్ యాదవ్, సెక్యూరిటీ హెడ్, వెంకటేష్ భాస్కరన్ ,మెరైన్ హెడ్ పాడియా టెక్నో కమర్షియల్ హెడ్ అశోక్ మిశ్ర, జయరాజ్ పిళ్లై, మీడియా మేనేజర్ బొనిగి శీనయ్య, పి శ్రీనివాసులు, రాజేష్ యాదవ్,తో పాటు వివిధ విభాగాల హెచ్వోడీలు, అడ్మిన్, హెచ్ఆర్ టీమ్, పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల వ్యాఖ్యలపై జనసేన ఖండన

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: వైసీపీ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఖండిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు పెద్ద పిచ్చోడు ప్రసన్న అని మంత్రి పదవి ఇవ్వని కారణంగా అతనికి మతిభ్రమించిందని గతంలో అతని పెద్దమనిషి అయ్యానని తనకు కూడా మంత్రి పదవి ఇవ్వాలని తమనేత వద్ద గొప్పల కోసం నోరు చేసుకుంటే జనసేన తరఫున లుంగీలు ఫంక్షన్ చేస్తామని కూడా ప్రస్తావించిన విష యం తెలిసిందే. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ లేదని తెలిసినా ఇలా పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్నారన్నారు. నియోజక వర్గంలో ఎన్నో సమస్యల గురించి స్పందించకుండా పవన్ కళ్యాణ్ మాట్లాడి నప్పుడు మాత్రమే స్పందించే ఎమ్మెల్యేని ప్రజలు తరిమి కొట్టడం ఖాయ మన్నారు. అక్రమ లేఅవుట్లు, ఇసుక అక్రమ రవాణా, ఆక్వా రైతులు నష్టాల లో ఉన్నారని వారి మీ స్పందన ఏమిటని ప్రశ్నించారు. అక్రమ గ్రావెల్, మైనింగ్ తవ్వకాలపై మీ స్పందన ఏమిటో చెప్పాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియా లేమి దీనిపై మీ స్పందన ఏమిటన్నారు. అధ్వానంగా ఉన్న పల్లెలు కనెక్టివిటీ రోడ్ల గురించి మీ స్పందన ఏమిటి? అని ప్రశ్నించారు. రద్దు చేసిన పింఛన్ల గురించి మీ స్పందన ఏమిటని ప్రశ్నించారు. శ్మశాన వాటికలు కబ్జాల చేస్తున్న మీ నాయకుల పై ఎలా స్పందిస్తారు? చాలా గ్రామా లకు శ్మశాన వాటికలు దారి లేదని, రైతుల పంట గిట్టుబాటు ధరల విషయంలో మీ ప్రభుత్వ వైఖరి ఏమి టో చెప్పాలన్నారు. నియో జక వర్గంలో ఉపాధి కల్పించే షుగర్ ఫ్యాక్టరీ మూసివేశారని, దీనిపై ఎలా స్పందిస్తారని నిలదీశారు. తుపాను బాధితులకు సహాయం చేయకపోగా జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టిన మీ వైనం పై స్పందన ఏమిటన్నారు. తమ ప్రాంతానికి బస్సులు లేవని అడిగినా రైతులు, ఆక్వా రైతులు తమకి నష్టపరిహారం అందలేదు అని అడిగిన ఎన్నోసార్లు అసహనానికి గురి కావడం మనం చూసిందే. ఇలా అనేక సమస్యలు నియోజక వర్గంలో ఉంటే వాటిపై స్పందించకుండా జనసేన పవన్ కళ్యాణ్ కి వస్తున్న ఆదరణ ఓర్వలేక పిచ్చి పట్టినట్లుగా మాట్లాడటం తగదని తెలిపారు. ఇక మంత్రుల విషయానికొస్తే వైసిపి మంత్రులందరికి మానసిక రోగం పట్టుకుందని జనసేన సభలకు పవన్ కళ్యాణ్‌కి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక చిత్ర విచిత్ర ధోరణి లో స్పందిస్తున్నారన్నారు. .ఈ కార్యక్రమంలో కంథర్ భాయ్, చిన్నరాజా, బాలు, వెంకటేష్, అలేఖ్, రేవతి, షాజహాన్, ప్రసన్న, ప్రతాప్, ఇంతియాజ్ పాల్గొన్నారు.